జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
మంగళవారం 24.ఫిబ్రవరి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

## ప్రజావాణి శేరిలింగంపల్లి జోన్ లో
# 19 ఫిర్యాదులు






## చేవెళ్ల మున్సిపాలిటీలకు...
# 'వంద కోట్లు'!



- మూడు పట్టణాలకు భారీ ప్యాకేజ్
- ఐదేళ్ల మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయండి
- ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు
- చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లకు ఘనంగా సన్మానం

చేవెళ్ల ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి): చేవెళ్ల నియోజకవర్గ రాజకీయాల్లో కొత్త ఊపు తీసుకొస్తూ మూడు మున్సిపాలిటీల అభివృద్ధికి రూ.100 కోట్ల చొప్పున నిధులు కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రకటించారు. ఐదేళ్ల కాలానికి సంబంధించి సమగ్ర అభివృద్ధి ప్రణాళిక (మాస్టర్ ప్లాన్) సిద్ధం చేసి ప్రాధాన్యతా క్రమంలో పనులు ప్రారంభించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తాగునీరు, డ్రైనేజీ, సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాళ్లు, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం వంటి మౌలిక వసతుల అభివృద్ధి ప్రధాన లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరే పనులకే తొలి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.సోమవారం చేవెళ్ల మున్సిపాలిటీలోని కేజీఆర్ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే కాలే యాదయ్య అధ్యక్షతన జరిగిన మున్సిపల్ చైర్‌పర్సన్, దేవర సమతా వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ కాసుల రాము గౌడ్, కౌన్సిలర్ల సన్మాన కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ పట్నం మహేందర్, రెడ్డి, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నరసింహారెడ్డి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ మాజీ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు

వివరాలు10లో..

## ఉప ముఖ్యమంత్రి కి స్వాగతం పలికిన కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ స్నేహమేహ్రా



వికారాబాద్, ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి): వికారాబాద్ జిల్లా అనంతగిరి హరిత రిసార్ట్ లో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల డిసిసి అధ్యక్షుల కోసం నిర్వహిస్తున్న పది రోజుల శిక్షణా శిబిరం లో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భం గా వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఉప ముఖ్యమంత్రి కి పుస్తకం అందించి స్వాగతం

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి
### వెనక నుండి దీకొట్టిన కాంటైనర్
### అక్కడికి అక్కడే మరణించిన ఉదయ్ కిరణ్





షాబాద్ ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి ) కాంతారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... హైతాబాద్ గ్రామానికి చెందిన దాసరి అజయ్ (19),హైదర్

8లో..

## ప్రభుత్వ భూములు కాంగ్రెస్ నేతలకు అప్పగింపా? సున్నం చెరువులో ఉద్రిక్తత



సున్నం చెరువు భూములపై కబ్జాల కలకలం... హైడ్రా అధికారులపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తీవ్ర ఆరోపణలు

8లో..

# మేడ్చల్ షీలా ఫోం యూనియన్ జరనల్ బాడీ సమావేశం



**మేడ్చల్, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):** మేడ్చల్ ప్రాంతంలోని కార్మికులకు ఎక్కడ సమస్య వచ్చినా బీ ఆర్ టి యు ముందుండి పరిష్కరిస్తుందని లేబర్ బోర్డు మాజీ చైర్మన్ పి.నారాయణ అన్నారు. మేడ్చల్ పట్టణంలో షీలా ఫోం కార్మికుల జనరల్ బాడీ సమావేశం బీ ఆర్ టి యు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సంబు ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న పి.నారాయణ మాట్లాడుతూ షీలా ఫోం కెపేనీలో గతంలో యూనియన్ స్థాపించడమే కాకుండా యాజమాన్యంతో మాట్లాడి కార్మికులకు మంచి వేతనాలు అందించేలా ఒప్పందం చేయడం జరిగిందని తెలిపారు. ఇలా ఎన్నో సమస్యలు పరిష్కరించామన్నారు. ప్రస్తుతం 2వ వేతన ఒప్పందం కూడా విజయవంతం చేసి తీరుతామని తెలిపారు. కార్మికులు ఐఖ్యమత్యంతో ఉండాలని, కార్మికులందరికి అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ టి యు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సంబు ప్రభాకర్, యూనియన్ జనరల్ సెక్రటరీ సిరాజుద్దీన్, శ్రీనాథ్, బూమునాయుడు, స్మరణ్ కుమార్, రమేష్, కుమార్, జయ, జ్యోతి, లంక ఎర్రయ్య, షీలా ఫోం కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ డ్రైవ్

## 52మంది విద్యార్థులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేత

## మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల

**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి)** ఇంగ్లిష్ విభాగం, కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్, మరియు తెలంగాణ స్కిల్ నాలెడ్జ్ సెంటర్ సంయుక్తంగా లక్ష్ ఫౌండేషన్ సహకారంతో ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాల విద్యార్థులు, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నిర్వహించాయి. రామోజీ ఫిల్మ్ సిటీ, కామెట్ స్టాఫింగ్, జస్ట్ డయల్, నవతా, ముత్తూట్ ఫినాన్స్, హెచ్ ఆర్ స్క్వేర్,హెచ్ ఆర్ కో వంటి ప్రముఖ కంపెనీలు పాల్గొన్నాయి.వందలాది మంది విద్యార్థులు ఇంటర్వ్యూలు మరియు రిక్రూట్‌మెంట్ ప్రక్రియల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం వృత్తి పురోగతి మరియు పరిశ్రమతో పరస్పర చర్య కోసం ఒక డైనమిక్ వేదికను సృష్టించింది,విద్యార్థుల ఉపాధి మరియు వృత్తిపరమైన వృద్ధికి కళాశాల యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.డి ఈ ఈ టి జిల్లా అధికారి రవీందర్ ఉపాధి యొక్క ప్రాముఖ్యతను మరియు ప్రైవేట్ రంగంలో అవకాశాలను పొందడానికి వారి నైపుణ్యాలను సుసంపన్నం చేసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. సురేష్ బాబు తమ లక్ష్యాలను చేరుకోవడానికి పని సంస్కృతిని పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. వృత్తి జీవితంలో రాణించేందుకు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు. 302 మంది విద్యార్థులు ఈ డ్రైవ్‌లో పాల్గొనగా 100 మందికి పైగా అభ్యర్థులు



ఎంపికయ్యారు.52 మంది విద్యార్థులు నియామక పత్రాలను తీసుకున్నారు.లక్ష్ ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ సుమన్ మాట్లాడుతూ విద్యార్థులకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, క్రమంగా వారి వృత్తిలో ఎదగాలని సూచించారు. అనంతరం డాక్టర్ ఎ. దుర్గప్రసాద్, కెరీర్ గైడెన్స్ అండ్ ప్లేస్‌మెంట్ సెల్ అధికారి, ప్లేస్‌మెంట్ డ్రైవ్‌ల ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంగ్లీష్ విభాగం మరియు కో-ఆర్డినేటర్ డాక్టర్ డి. మక్లా, విద్యార్థులను జాబ్ డ్రైవ్‌లో చురుకుగా పాల్గొని వృత్తిని అభివృద్ధి చేసుకోవాలని ప్రోత్సహించారు.వైస్ ప్రిన్సిపాల్ వి. శ్రీనివాస్ రెడ్డి, వి. ఇందిర,ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ మధు ధర్మపురి, లక్ష్ ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ సుమన్, రవికుమార్, డాక్టర్ జి. ప్రవీణ్ కుమార్, డాక్టర్ కృష్ణ మోహన్, డాక్టర్ పి. విజయలక్ష్మి, పి. విద్యాసాగర్, డాక్టర్ యాదగిరి రెడ్డి, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ డి బాలనరసింహ, డాక్టర్ వి. శేఖర్, డాక్టర్ పి. రమాదేవి, ది. రమాదేవి డాక్టర్ అపర్ణ చతుర్వేది, డాక్టర్ నాగేంద్ర, తెలంగాణ స్కిల్ నాలెడ్జ్ సెంటర్ మెంటార్ వి. నాగరాజు, అధ్యాపకులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బిజెపి ఎంపీ ఎమ్మెల్యేలపై దాడులను నిరసిస్తూ బిజెపి నాయకుల నిరసన



**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ ఎమ్మెల్యేలు,ఎంపీ లపై దాడులు,బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచందర్ రావు అక్రమ అరెస్టులను తీవ్రంగా నిరసిస్తూ,శేరిలింగంపల్లి అసెంబ్లీ,చందానగర్ గాంధీ విగ్రహం నుండి జీహెచ్ఎంసీ మియాపూర్ సర్కిల్ కార్యాలయ అంబేద్కర్ విగ్రహం వరకు,భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోపుకొండ మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేసి, అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన మౌన ప్రదర్శన కార్యక్రమం చేపట్టడం జరిగింది,ఈ సందర్భంగా బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోపుకొండ మహిపాల్ రెడ్డి,బీజేపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు,టిపిసి, మెంబర్ పోరెడ్డి బుచ్చిరెడ్డి మాట్లాడుతూ....అక్రమ అరెస్టులు, పోలీసుల నిర్బంధాలు కాషాయ ప్రభంజనాన్ని ఆపలేవు అధికార అహంకారానికి, ప్రభుత్వ బెదిరింపులకు భారతీయ జనతా పార్టీ భయపడే ప్రసక్తే లేదు,తెలంగాణ సమాజం కోసం, ప్రజల హక్కుల కోసం బిజెపి నాయకులు, కార్యకర్తలు చేస్తున్న అలుపెరగని పోరాటం ఇది,ధర్మం గెలిచే వరకు ఈ పోరు ఆగదు!కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అక్రమ అరెస్టులను ఆపాలి,లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా మరింత పెద్ద స్థాయిలో ఉద్యమాలకు శ్రీకారం చుట్టి, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము అని అన్నారు,ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు రాచమళ్ళ నాగేశ్వర్ గౌడ్ ,బీజేపీ జిల్లా కార్యదర్శి మాణిక్ రావు, శేరిలింగంపల్లి డివిజన్ బీజేపీ కాంటెస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్,బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ అజిత్ సేనాపతి,చందానగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్ రెడ్డి,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్,మియాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, మాదాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి,బీజేపీ జిల్లా ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి విజేందర్ ,బీజేవైఎం నాయకులు రాజు శెట్టి,విష్ణు,బీజేపీ మహిళా నాయకురాలు పద్మ,పార్వతీ,శోభా,బీజేపీ నాయకులు వనమా శ్రీనివాస్,అమరేందర్,రత్నకుమార్, రాములు,ప్రశాంత్ చారి,రాజు, బీజేవైఎం నాయకులు రాము యాదవ్,లోకేష్,విజయ్,స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ డిఫెన్స్ మద్యం బాటిళ్ల పట్టివేత : శివ అనే వ్యక్తి అరెస్ట్

### రూ.1.40 లక్షల విలువ చేసే 70 మద్యం బాటిళ్ల స్వాధీనం

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):** ఏపీ సంపర్క్ క్రాంతి రైల్లో ఢిల్లీకి చెందిన మద్యం బాటిళ్లను తీసుక వస్తున్నారనే సమాచారం మేరకు ఎస్టీఎఫ్ బీ టీమ్ సీఐ బిక్షారెడ్డి, ఎస్సై బాలరాజు సిబ్బందితో పాటు ఆర్‌పీఎఫ్, జి ఆర్ పి ఎఫ్ పోలీసులు కలిసి కాచిగూడ రైల్లో తనిఖీలు నిర్వహించారు.ఢిల్లీలో ప్రైవేట్ ఉద్యోగం చేసుకుంటున్న ఏపీకి చెందిన శివ అనే వ్యక్తి ఈ మద్యం బాటిళ్లను హైదరాబాద్‌కు తీసుక వస్తున్నాడు.నిందితుడి వద్ద 70 ఢిల్లీ డిఫెన్స్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.పట్టుకున్న మద్యం విలువ రూ. 1.40 లక్షలుగా ఉంటుందని అంచనా వేశారు.పట్టుబడిన మద్యం బాటిళ్లలో ఢిల్లీ డిఫెన్స్ బాటిళ్లు బెండర్ స్పెడ్ 23, సిగ్నినేచర్ 11, రాయల్ చాలెంజ్ 12 ఓల్డ్ మంక్



రమ్ 24 బాటిళ్లుగా ఉన్నాయి.మద్యం బాటిళ్లను, నిందితుడు శివను కాచిగూడ ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించినట్లు సీఐ బిక్షా రెడ్డి తెలిపారు..

# రొండా మల్లారెడ్డి దశదినకర్మకు హాజరైన కంటోన్మెంట్ ఎమ్మెల్యే



**మేడ్చల్, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి పూడూరు- కిష్టపూర్ డివిజన్ పరిధిలోని పూడూరు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు,హరిహర నందన అయ్యప్ప స్వామి దేవాలయ ధర్మకర్త రొండా మల్లారెడ్డి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే.కాగా సోమవారం పూడూరు గ్రామంలోని వారి నివాసంలో నిర్వహించిన దశదినకర్మ కార్యక్రమానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ హాజరై ఆర్.మల్లారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.గతంలో కాంగ్రెస్ పార్టీ కంటోన్మెంట్ లీడర్షిప్ డెవలప్మెంట్ ప్రోగ్రాం ఇంచార్జీగా ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి విశేషంగా సేవలు అందించారని తెలిపారు.తనకు మల్లారెడ్డితో ప్రత్యేకమైన అనుబంధం ఉందని తన ఎదుగుదలకు మల్లారెడ్డి సహకారం మరిచిపోలేనిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి,దేవర యంజాల్ సీతారామచంద్రస్వామి ఆలయ చైర్మన్ లక్ష్మీనారాయణ,మాజీ సర్పంచ్ ఎన్.నర్సింహా రెడ్డి,మాజీ ఎంపీటీసీ రఘు,మాజీ వార్డు సభ్యులు శేఖర్ రెడ్డి,మల్లెల కృష్ణ,కోలా వెంకటేష్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పురపాలిక అభివృద్ధికి సమన్వయంగా పనిచేస్తాం



**మేడ్చల్, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):**పురపాలిక పరిధిలోని ప్రధాన సమస్యలు, ప్రజల ఇబ్బందుల పరిష్కారమే ప్రథమ లక్ష్యంగా సహచర కౌన్సిలర్లతో సమన్వయంగా పనిచేస్తామని చైర్పర్సన్ లావుడ్య శ్రీదేవి నాయక్ అన్నారు. సోమవారం ఎల్లంపేట్ పురపాలిక సంఘం కార్యాలయంలో నూతన చైర్పర్సన్ శ్రీదేవి నాయక్ పండితుల మంత్రోచ్ఛరణల మధ్య పదవి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా.. చైర్ పర్సన్ శ్రీదేవి నాయక్, వైస్ చైర్ పర్సన్ మేకల రజిత మాట్లాడుతూ.. పురపాలక పరిధిలో ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ప్రధానంగా మౌలిక వసతులను ప్రజలకు ఇబ్బంది కలగకుండా అందుబాటులో ఉండేలా సహచర కౌన్సిలర్లతో కలిసి సమన్వయంగా పనిచేసి పురపాలిక అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన చైర్పర్సన్, వైస్ చైర్ పర్సన్లను బిఆర్ఎస్, బిజెపి నాయకులు మర్యాద కపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

## ప్రజావాణి శేరిలింగంపల్లి జోన్ లో 19 ఫిర్యాదులు




**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి జోన్వ్యాప్తంగా సోమవారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగింది. జోనల్ కార్యాలయం తోపాటు నర్సింగ్ ,అమెన్పూర్ , పటాన్చెరువు,మియాపూర్ శేరిలింగంపల్లి సర్కిల్లో అధికారులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.కాగా మొత్తం 19 వినతులు అధికారులకు అందాయి .ఇందులో జోనల్ కార్యాలయంలో 4,శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో 9, నర్సింగ్ సర్కిల్ కార్యాలయంలో 1, మియాపూర్ సర్కిల్ కార్యాలయంలో 3,అమెన్పూర్ సర్కిల్ 2 చొప్పున వినతులు వచ్చాయి. ఇందులో పట్టణ ప్రణాళిక, పన్ను విభాగం, ఇంజనీరింగ్ కు సంబంధించి సమస్యలను ప్రజలు వినతిపత్రం రూపంలో అందించారు.జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే ఆయా విభాగాల అధికారులతో కలిసి ప్రజావాణిలో వినతులను స్వీకరించారు....

# కన్నుల పండుగగా మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవం

### - మల్లన్న స్వామి ఆశీస్సులతో మున్సిపాలిటీ ప్రజలు సంతోషంగా ఉండాలి

### -అలియాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కంఠం శిరీషా కృష్ణా రెడ్డి



**శామీర్ పేట్, ఫిబ్రవరి 23,(ప్రజాజ్యోతి)** అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోనీ తుర్కపల్లి శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఇందులో భాగంగా నిర్వాహకులు సోమవారం కళ్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ కంఠం శిరీషా కృష్ణా రెడ్డి పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ.. మల్లికార్జున స్వామి ఆశీస్సులతో అలియాబాద్ మున్సిపాలిటీ ప్రజలు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కళ్యాణ ఉత్సవానికి మున్సిపాలిటీ ప్రజలతో పాటు, చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన వందలాది మంది భక్తులు, నాయకులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకి రమేష్ ,మున్సిపల్ కౌన్సిలర్ లు,గురకాల దీప సాయికృష్ణ, ముద్దం సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తంటాం యాదగిరి ,గొలిపల్లి ఉపేందర్ రెడ్డి ,యాదవ సంఘం మరియు కురుమ సంఘం నాయకులు ,తుర్కపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అరాచక పాలన కొనసాగిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

### మండిపడ్డ హయత్ నగర్ తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీ శ్రేణులతో కలిసి నిరసన కార్యక్రమం



**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి)**
సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒకవైపు బీజేపీ ఎమ్మెల్యేలపై కాంగ్రెస్ నాయకులు దాడులకు పాల్పడుతుండగా మరోవైపు హిందువులపై దారుణమైన అకృత్యాలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ రాష్ట్రంలో నెలకొన్న ఈ అరాచక పరిస్థితులను హయత్ నగర్ బీజేపీ తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామ్ చందర్ రావు సహా బీజేపీ ఎమ్మెల్యేలు,ఎంపీలు, ఎమ్మెల్సీలను అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొంటూ హయత్ నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సోమవారం బీజేపీ శ్రేణులతో కలిసి హయత్ నగర్ తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల గొంతు నొక్కివేయడం సరైంది కాదని,ప్రజల సమస్యలపై ప్రశ్నించిన నాయకులను అక్రమ కేసులతో ఇరికించడం తగదని మండిపడ్డారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అక్రమ అరెస్టులను విరమించి, చట్టపరమైన విధానాలను పాటించాలని డిమాండ్ చేశారు.ప్రజల హక్కుల పరిరక్షణ కోసం బీజేపీ ఎల్లప్పుడూ పోరాటం కొనసాగిస్తుందని, ఎలాంటి ఒత్తిడులకు లొంగబోమని ఈ నిరసన కార్యక్రమంలో స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో బీజేపీ రంగా రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్,డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, సీనియర్ నాయకులు కొత్త రవీందర్ గౌడ్, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్,డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవింద చారి, నాయకులు జనార్దన్,శక్తి సింగ్, లక్ష్మణ్, సుజాత, సైదామా,పారంద క్రిష్ణ, అరుణ్, ఎర్ర ప్రేమ్, బీజేవైఎం అధ్యక్షులు అఖిలేష్, భరత్ నాయక్,అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ మెర్జర్ మూమెంట్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు

### - ఎమ్మెల్యే శ్రీగణేష్ చేతుల మీదుగా ట్రోఫీల ప్రదానం





**బోయిన్‌పల్లి, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ ప్రాంత అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని, కంటోన్మెంట్ బోర్డును రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేయాలనే డిమాండ్‌కు మద్దతుగా బోయిన్‌పల్లి యువత ఆధ్వర్యంలో నిర్వహించిన "కంటోన్మెంట్ మెర్జర్ మూమెంట్ క్రికెట్ టోర్నమెంట్" ఘనంగా ముగిసింది. బోయిన్‌పల్లిలోని కంటోన్మెంట్ ప్లే గ్రౌండ్‌లో మూడు రోజుల పాటు ఉత్సాహంగా సాగిన ఈ టోర్నమెంట్‌లో మొత్తం 68 జట్లు పాల్గొన్నాయి.ఫైనల్ మ్యాచ్‌లో అనీల్ సిసి మరియు బాదం సిసి జట్లు తలపడ్డాయి. హోరాహోరీగా సాగిన ఈ పోటీలో అనీల్ సిసి జట్టు విజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ విజేతలకు ట్రోఫీలు, మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కంటోన్మెంట్ బోర్డు మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం అయ్యే వరకు యువత ఇదే ఉత్సాహంతో తమ మద్దతును కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఆటలో గెలుపు-ఓటములు సహజమని, క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలని యువతకు సూచించారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయని తెలిపారు. కంటోన్మెంట్ మెర్జర్ మూమెంట్‌కు యువత అందిస్తున్న మద్దతు తన పోరాటానికి మరింత బలాన్నిస్తోందని అన్నారు.ఈ బహుమతుల ప్రదానోత్సవంలో కంటోన్మెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అరాచక పాలనపై బీజేపీ గర్జన

### తుర్కయంజాల్ బిజెపి అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

### రేవంతుద్దీన్ డౌన్ డౌన్ అంటూ సీఎం దిష్టిబొమ్మ దగ్ధం



**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి)** ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన కామారెడ్డి ఎమ్మెల్యే శ్రీ కాటిపల్లి వెంకటరమణారెడ్డి నివాసంపై కాంగ్రెస్ గూండాలు జరిపిన దాడిని నిరసిస్తూ యువ నేత,తుర్కయంజాల్ బిజెపి పార్టీ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో బిజెపి పార్టీ నాయకులు, శ్రేణులతో కలసి సోమవారం భారీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా తుర్కయాంజల్ మున్సిపాలిటీ బీజేపీ శాఖ ఈ సంఘటనను తీవ్రంగా ఖండించింది.తుర్కయాంజల్ చౌరస్తాలో భారీ ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసి రేవంతుద్దీన్ డౌన్ డౌన్ అంటూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ శాంతిభద్రతలను కాపాడటంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ప్రతిపక్ష నాయకులపై దాడులు చేయించడం పిరికిపంద చర్య అని మండిపడ్డారు.నిరంకుశ పోకడలు ఎమ్మెల్యేకు మద్దతు తెలపడానికి వెళు ్తన్న బీజేపీ నాయకులను ఆదివారం నుండి హౌస్ అరెస్టులు చేయడం కాంగ్రెస్ భయానికి నిదర్శనమని ధ్వజమెత్తారు,కామారెడ్డి గడ్డపై బిడ్డను తాకితే రాష్ట్రమంతా బీజేపీ కార్యకర్తలు తిరగబడతారన్నారు.ఎన్ని అక్రమ కేసులు పెట్టినా అరెస్టులు చేసినా మా నాయకుడు కాటిపల్లి వెంకటరమణారెడ్డి కి అండగా నిలబడతామని,ఈ అరాచక, నియంత పాలనను ప్రజలు గమనిస్తున్నారని త్వరలోనే బుద్ధి చెబుతారన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్ ,కొత్త రాంరెడ్డి,కరడి అనిల్,కొండ్రు పురుషోత్తం కందల బల్ దేవ్ రెడ్డి ,సురేష్,రవీందర్ రెడ్డి, దాస్,జ్ఞానేశ్వర్,భిక్షపతి,మధు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని తమ నిరసన వ్యక్తం చేశారు.

# పార్లే అగ్రో స్మూద్ కేసర్ బాదాం విడుదల

### - డైరీ పానీయాల శ్రేణిలోకి సంప్రదాయ భారతీయ రుచికి ఆహ్వానం !




**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):** భారత పానీయాల మార్కెట్‌లో నూతన ఆవిష్కరణలకు ప్రతీకగా నిలిచిన అతిపెద్ద భారతీయ పానీయాల సంస్థ పార్లే అగ్రో, తన ఫ్లాగ్ షిప్ డైరీ పానీయ బ్రాండ్ స్మూద్ పరిధిలో తాజా ఉత్పత్తిగా స్మూద్ కేసర్ బాదాంను విడుదల చేసింది. స్మూద్ ఫ్లేవర్డ్ మిల్క్ పోర్ట్‌ఫోలియోలోకి ఈ కొత్త రుచి చేరడం ద్వారా,రుచికరమైన,విలాసవంతమైన డైరీ పానీయాలను కోరుకునే వినియోగదారులకు మరొక ఎంపికను అందిస్తోంది.భారతదేశం అంతటా విస్తృతంగా ఆదరణ పొందిన రుచులలో కేసర్ బాదాం ఒకటి.దాని ఘనత మరియు రుచికి ఇది ప్రసిద్ధి.స్మూద్ కేసర్ బాదాం, బాదం యొక్క పోషక విలువలు,కుంకుమపువ్వ సువాసనను ,మృదువైన పాలను కలిపి,స్మూద్ ప్రత్యేక శైలిలో ఒక ప్రీమియం అనుభూతిని అందిస్తుంది. పండుగ సందర్భాలు, కుటుంబ సమావేశాలు, సాయంత్రపు ఆస్వాదన లేదా రోజులో ఏ సమయంలోనైనా త్రాగడానికి సరైన రిఫ్రెషింగ్ పానీయంగా ఇది అనుకూలంగా ఉంటుంది.80 ఎంఎల్ టెట్రా పాకెట్ రూ.10 కు 150 ఎం.ఎల్ బాటిల్ రూ.20 ధరలలో లభ్యమవుతూ, ప్రతిరోజు వినియోగానికి సౌకర్యవంతంగా,అందుబాటులో ఉండేలా రూపొందించబడింది .స్మూద్ కేసర్ బాదాం విడుదలపై వ్యాఖ్యానించిన పార్లే అగ్రో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్, సీఎంఓ నాదియా చౌహాన్ మాట్లాడుతూ...ప్రారంభం నుంచే,స్మూద్ ఆనందానుభూతి కలిగిన డైరీ ఆధారిత పానీయాలను మరింత అందుబాటులోకి తీసుకువచ్చి డైరీ పానీయాల విభాగం పునర్నిర్వచించింది.స్మూద్ ఫ్లేవర్డ్ మిల్క్ శ్రేణి, యువతతో పాటు కుటుంబాలలో వేగంగా ఆదరణ పొందింది. కేసర్ బాదాం భారతీయ సంస్కృతిలో బలమైన అనుబంధం కలిగిన రుచి కావడం వల్ల మా పోర్ట్‌ఫోలియోకు ఇది సహజమైన జోడింపుగా మారింది.స్మూద్ కేసర్ బాదాం ద్వారా,ఈ సంప్రదాయ రుచిని ఆధునిక, ఆన్-ది-గో ఫార్మాట్‌లో అందిస్తున్నాం.ఈ లాంచ్ భారతదేశం నిజంగా కనెక్ట్ అయ్యే రుచులలో పాతుకుపోయి, అభివృద్ధి చెందుతున్న వినియోగదారుల ప్రాధాన్యతలకు అనుగుణంగా ఉండే ఉత్పత్తులను నిర్మించడంపై మా నిరంతర దృష్టిని ప్రతిబింబిస్తుంది.అని తెలిపారు.

స్మూద్ కేసర్ బాదాం,పట్టణ,గ్రామీణ మార్కెట్లలో వివిధ ప్యాక్ పరిమాణాలలో, అందుబాటులో ఉంటుంది,ఇందులో జనరల్ ట్రేడ్, మోడర్న్ ట్రేడ్ మరియు అభివృద్ధిలో ఉన్న డిజిటల్, క్విక్ కామర్స్ ప్లాటుఫార్మ్ కూడా ఉన్నాయి. అవుట్‌లెట్లకు సేవలందిస్తోంది. ఫ్రూటీ, ఆప్పీ, ఆప్పీ ఫిజ్, బి ఫిజ్, స్మూద్, బైలీ,బైలీ సోడా, ధిషూమ్, మరియు బాంబే 99 వంటి బ్రాండ్లతో, సంస్థ వ్యూహం,ఉత్పత్తి అభివృద్ధి,వ్యాపార విధానాలను ముందుకు నడిపించే ఆవిష్కరణ శక్తిపై నిరంతర విశ్వాసం కలిగి ఉంది.ఈ విశ్వాసం పార్లే అగ్రోను పరిశ్రమ,వినియోగదారుల దృక్పథాలను మారుస్తూ, కొత్త పోకడలను స్థాపించే సంస్థగా నిలబెట్టింది.

# చిల్కానగర్ డివిజన్లోని బీరప్ప గడ్డలో సిసి రోడ్డు పనులను పర్యవేక్షించిన మాజీ కార్పొరేటర్



ఉప్పల్ ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ డివిజన్లోని బీరప్ప గడ్డ లక్ష్మీనరసింహ ఆలయం ఎదురుగా ఉన్న వీధులలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్ పనులను పర్యవేక్షించారు. అనంతరం గీతా ప్రవీణ్ మాటాడుతూ డివిజన్లోని అన్ని ప్రాంతాలలో సాంక్షన్ అయిన సిసి రోడ్డు పనులను దశలవారీగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని, పెండింగ్ లో ఉన్న శాంక్షన్ కావలసిన మిగతా పనులను కూడా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో పూర్తి చేస్తామని తెలుపుతూ, సిసి రోడ్డు నిర్మాణ సమయంలో కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగమ అధికారులు కూడా నిర్మాణ సమయంలో తప్పకుండా సిసి రోడ్డు పనులను పర్యవేక్షించాలని అన్నారు కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల రెడ్డి ,కోకొండ జగన్,గోవు ఆనంద్, ఇంద్రసేనారెడ్డి, బాలు, బస్తీ వాసులు బాలరెడ్డి,భాస్కర్ రెడ్డి ,చంద్రమౌళి , లక్ష్మమ్మ, పార్వతమ్మ, రేణుక, సుజాత,వనజ, సరస్వతి, బాలు మొదలగువారు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి కోసం అందరూ సమిష్టిగా కృషి చేయాలి

### - తలకొండపల్లి సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్.




**తలకొండపల్లి ఫిబ్రవరి23 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి గ్రామాన్ని అన్ని అంగులాలలో అభివృద్ధి చేసుకుందామని ప్రజలందరూ కలిసికట్టుగా సహకరించాలని సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్ అన్నారు.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్ అధ్యక్షతన పాలకవర్గంతో కలిసి సోమవారం తొలి గ్రామసభ సమావేశం పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించారు.సర్పంచ్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం జరిగిన ఈ మొదటి సమావేశానికి గ్రామ ప్రజలు,యువకులు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలు అభ్యర్థనలు గ్రామ సభ సమావేశంలో చర్చించడం జరిగింది.తలకొండపల్లి గ్రామంలో ఉన్న అనేక సమస్యలపై గ్రామ సభలో చర్చించినట్లు సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్ తెలిపారు.గ్రామంలో ఉన్న ఆసుపత్రిలో సరైన డాక్టర్లు సదుపాయం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఈ విషయం పట్ల ఉన్నతాధికారులకు సమాచారం అందించి త్వరలోనే ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించే విధంగా డాక్టర్లు ఎర్పాటుకు కృషి చేస్తామని సర్పంచ్ పేర్కొన్నారు.గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ నూకం కోటేశ్వర్,గ్రామ మాజీ సర్పంచ్ లలితజ్యోతయ్య,మాజీ ఉపసర్పంచ్ పద్మ అనిల్,సెక్రటరీ సత్యం,గ్రామ వార్డు సభ్యులు కనుక వెంకటయ్య,పోతుగంటి కుమార్,ఈటమోని లత మల్లేష్,ఈటమోని వెంకటేష్,పద్మ జ్యోతి కిషోర్,పెరుమాళ్ల అలివేలు అంజనేయులు,తిరుమణి అనుష రవి గౌడ్,తుమ్మ ప్రేమలత నరసింహ,నాయిని లక్ష్మీకాంత్,తుమ్మ నరసింహ, నాయకులు నీలకంఠం పాండు,పెరుమాళ్ల రాములు,వెంకటాచారి, మల్లేష్,విట్టల్,ఆంజనేయులు లింగం యాదవ్,కారోబర్ శేఖర్,అంగనవాడీల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఏ లేఔట్ లో పారిశుద్ధ్యం వీధిదీపాలు,రోడ్ల సమస్యలను పరిష్కరించండి




### -జిహెచ్ఎంసి అదనపు కమిషనర్ (పారిశుద్ధ్యండ రవాణా) జనాబ్ సీ.ఎన్ రఘు ప్రసాద్ కు వినతి పత్రం

### - భగయత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

**ఉప్పల్ ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి** ప్రతి సోమవారం కమీషనర్ ఆఫీసులో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వస్తున్న వినతులు స్వీకరిస్తూ వాటి పరిష్కారానికి ప్రయత్నిస్తున్న అధికారుల సమక్షంలో నేడు ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు లేఔట్ లో ఉన్నటువంటి సమస్యలు పారిశుధ్యం రోడ్లపై ఎక్కడికక్కడ చెత్త పేర్కొని తద్వారా విపరీతమైన దోమల బెడదతో నివాసతులు విపరీతమైన ఇబ్బందులు పడుతూ... డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధుల బారిన పడుతున్నారని అదేవిధంగా లేఔట్ లో వీధిదీపాలు లేక రాత్రి సమయంలో ప్రతిరోజ్లో మద్యం సేవిస్తూ అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని, లేఔట్ లో ప్రతి రోడ్డు గుంతల మయంగా తయారై వాహనదారులు నరకయాతన అనుభవిస్తూ రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని తెలియజేస్తూ వినతి పత్రం అందిస్తూ.. వినతి పత్రాల ద్వారా ఇలాంటి వినతులు సంబంధిత ప్రభుత్వ కార్యాలయాలలో అనేకసార్లు విన్నవించుకున్న నిమ్మకు నీరెత్తినట్లువ్యవహరిస్తున్నారని.ఇకనైనా కనీస మౌలిక వసతులను కల్పించాలని కోరడం జరిగింది.అదేవిధంగా ఇటీవల కాలంలో ఉప్పల్ లో లక్ష్మారెడ్డి కాలనీ,సూర్య నగర్ కాలనీ,రాజ్ నగర్ కాలనీ, పలు కాలనీలలో కొత్తగా సీసీ రోడ్లు నిర్మించిన సమయంలో రోడ్లపై పెద్ద పెద్ద మట్టి కుప్పలు జమ చేసి వాటిని పట్టించుకోకుండా అలాగే వదిలేయటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొందని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల మధుసూదన్ రెడ్డి, గరికపాటి శివప్రసాద్ , ముజకరి పవన్ , మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు గాయపడిన వ్యక్తిని పరామర్శించిన గ్యారాల



**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి)** జిహెచ్ఎంసి నాగోల్ సర్కిల్ లో నివసిస్తున్న నారమళ్ళ రాము అనే వ్యక్తి మేస్త్రీ పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు బిల్డింగ్ పై నుండి క్రింద పడడంతో నడుము ఎముకలు విరిగిపోవడం జరిగింది.వైద్య చికిత్స కోసం అతడిని హయత్ నగర్ లోని సన్ రైజ్ హాస్పటల్లో చేర్పించారు. సమాచారం అందుకున్న పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ 1వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ గారాల శ్రీనివాస్ గౌడ్ వెంటనే సన్ రైజ్ హాస్పిటల్ కు చేరుకొని చికిత్స పొందుతున్న రామును పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి కొండంత ధైర్యాన్ని నూరి పోశారు. గాయాలపాలైన వ్యక్తి త్వరగా కోలుకునేలా మెరుగైన చికిత్సను అందించాలని ఆ వ్యక్తి పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని తాజా మాజీ కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు.

## డ్వాక్రా మహిళా సంఘం భవన నిర్మాణానికి భూమి పూజ



**తలకొండపల్లి ఫిబ్రవరి23 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని చంద్రధన గ్రామానికి ఈజీఎస్ నిధుల నుండి రూ.10లక్షల వ్యయంతో మహిళా సమాఖ్య భవనం మంజూరైంది.ఇట్టి భవనానికి గ్రామ సర్పంచ్ సొల్లు రంగమ్మ పాలకవర్గంతో కలిసి గ్రామంలోని కామునిఖంత వద్ద సోమవారం భూమి పూజ చేసి ప్రారంబించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..డ్వాక్రా మహిళా సంఘాల అభివృద్ధి ద్వారానే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.ఈజీఎస్ నుండి రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఈ నూతన భవనంలో మహిళా సంఘాల సమావేశాలు,శిక్షణ కార్యకలాపాలకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఎన్నెడ్ల రవీందర్ రెడ్డి,ఎపీఎం రామస్వామి,గ్రామ వార్డు సభ్యులు బేగరి అలివేలు,ముసిలి పార్వతమ్మ వెంకటేష్,ఈటమోని అజయ్,గాజుల భారతమ్మ సత్తయ్య,సిసి రాములు,మాజీ సర్పంచ్ బక్కి కుమార్,మాజీ ఉప సర్పంచ్ సొల్లు సుధాకర్,బేగరి రాములు,మాజీ ఎంపిటిసి సుధాకర్ రెడ్డి,కటికెల శేఖర్,కటికెల మల్లేష్,శ్యాంసుందర్ రెడ్డి,మహిళా సంఘం అధ్యక్షురాలు శంకర్ బాయి,విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు శ్రీలత,అనిత,నల్లబోలు కర్ణాకర్ రెడ్డి,కుమ్మరి భాస్కర్,గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వనం జయరాజును సన్మానించిన బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జన్ శేకర్



**ఉప్పల్ ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి** నాయకులురాజును బాపూజీ నగర్ సరస్వతి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షునిగా రెండవసారి నియమితులైన వనం జయరాజును బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడమైనది. ఈ సందర్భంగా పది సంవత్సరాల కాలంలో నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ సహకారంతో సరస్వతి నగర్ కాలనీలో చాలా సంవత్సరాలుగా ఉన్న ముంపు సమస్యను పరిష్కరించడమే కాకుండా రోడ్లు డ్రైనేజీలు కూడా ఏర్పాటు చేయించారని అలాగే కొత్తగా కాలనీలో ఉన్న ఖాళీ స్థలంలో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయించారని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో హనుమంతరావు కట్ట బుచ్చన్న గౌడ్ చంద్రశేఖర్ రోహిత్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## అల్వాల్ ప్రజావాణి కార్యక్రమంలో సమస్యల అర్జీలపై చర్చలు



**అల్వాల్ ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి)** అల్వాల్ సర్కిల్ లో సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణిలో పలు సమస్యలపై ఆర్జీలు సమర్పించారు బిజెపి నాయకులు బాటసారులకు రోడ్లపై పట్టుకున్న చిన్నచితికా వ్యాపారస్తుల వలన ఇబ్బంది కలుగుతుందని వాటిని తొలగించాలని డిసి భోగేశ్వర లకు తెలియపరిచారు వెంకటాపురం కొత్తబస్తీలోని అంబేద్కర్ భవనమును పేదవారికి ఉపయోగపడే విధంగా నామమాత్రపు రుసుము వసూలు చేయాలని బస్తీ వాసులు అర్జీలు పెట్టుకున్నారు భవనములో విద్యుత్తు లేక నీటి సమస్య ఉన్నందున బోర్వెల్లు సరిచేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మల్లికార్జున గౌడ్ లక్ష్మణ్ ముదిరాజ్ కార్తీక్ గౌడ్ అనిల్ కుమార్ యాదవ్ రవి కిరణ్ మరియు కొత్తబస్తీ నాయకులు ప్రేమ్ కుమార్ రాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు

## నీటి సమస్యను పరిష్కరించండి

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి )** నేడు ప్రజావాని సందర్భంగా సిపిఐ నాయకులు ఐడిపిఎల్ లోని వాటర్ వర్క్స్ కార్యాలయంలో నీటి సమస్యపై వినతి పత్రం ఇవ్వడం జరిగిందిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ మండలం పరిధిలో మంచి నీటి సరఫరా గతంలో నిర్థిష్ట సమయంలో సరఫరా జరిగేదని కానీ గత కొన్ని వారాలుగా సమయపాలన పాటించకుండా ఇష్ట రితిన విడుదల చేస్తున్నారని దీని వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.అదే విధంగా గతంలో గంటన్నర,రెండు గంటలు నీటిని సరఫరా చేస్తే నేడు కేవలం అర్ధగంట మాత్రమే విడుదల చేస్తున్నారాని దీని వల్ల ప్రజలు నీటి కొరతతో ఇబ్బందులకు గురవుతున్నారని కావున వెంటనే పైన పేర్కొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. జనరల్ మేనేజర్ మాధవి వచ్చే వారం లోపు సమస్యను పరిష్కరిస్తానని అన్నారు లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని సిపిఐ నాయకులు అధికారికి చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, మండలం కార్యదర్శి స్వామి, సహాయ కార్యదర్శి రాములు,శాఖ కార్యదర్శి సహదేవ రెడ్డి, వెంకటేష్,ప్రజానాట్యమండలి అధ్యక్షులు బాబు,మాజీ కౌన్సిలర్ నర్సయ్య,సిపిఐ నాయకులు మల్లేష్,యాదయ్య,బాబు,శ్రీను,ఇమామ్,రాజేశ్వర్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ జోన్ లో ఉప్పల్ జోనల్ కమిషనర్ జిహెచ్ఎంసి సమీక్ష సమావేశం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి** జోనల్ కమిషనర్, ఉప్పల్ జోన్ ఎం ఎం సి ,ఉప్పల్ జోన్లోని అన్ని డిప్యూటీ కమిషనర్లు (డీసీ లు), అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు ( ఏఎంసి లు), టాక్స్ ఇన్స్పెక్టర్లు (టీ ఐ లు) బిల్ కలెక్టర్లు (బీసీ లు)తో సమీక్షా సమావేశం నిర్వహించారు.సమావేశంలో, జోనల్ కమిషనర్ ఈ క్రింది ఆదేశాలను జారీ చేశారుఆస్తి పన్ను (పీటీ ) ప్రభావవంతమైన వసూలును సులభతరం చేయడానికి అన్ని టీ ఐ లు/బీసీ లు వారి సంబంధిత అధికార పరిధిలోని కాలనీ సంక్షేమ సంఘాలతో సంభాషించాలి.ప్రతి ఏఎంసి , టీ ఐ , బీసీ ప్రతిరోజూ కనీసం 25 ఆస్తులను సందర్శించాలి.వన్ టైమ్ సెటిల్మెంట్ (ఓ టీ ఎస్ ) పథకం గురించి పౌరులలో విస్తృత అవగాహన కల్పించాలి, అర్హులైన ఆస్తి యజమానులు ఈ పథకాన్ని ఉపయోగించుకునేలా పెండింగ్ బకాయిలను చెల్లించేలా ప్రోత్సహించాలి



## ట్రాఫిక్ నియంత్రణ కోసం స్వచ్ఛందంగా ముందు కదిలిన దేవేందర్ నగర్ జేఏసీ నాయకులు

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి )**కుత్బుల్లాపూర్ : గాజులరామారం సర్కిల్ మహదేవపురం డివిజన్ దేవేందర్ నగర్ లో సోమవారం, శుక్రవారం రోజులలో జరుగుతున్న వారాంతపు సంత వల్ల సాయంత్రం వేళలో దేవేందర్ నగర్ చౌరస్తా నుండి రావినారాయణరెడ్డి నగర్ చౌరస్తా వరకు ట్రాఫిక్ జామ్ సమస్య ఏర్పడుతుంది. దీంతో అటువైపుగా రాకపోకలు సాగించే వాహనదారులు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యను గుర్తించిన దేవేందర్ నగర్ జేఏసీ నాయకులు సోమవారం మధ్యాహ్నం మూడు గంటల నుండి సంతకు విచ్చేస్తున్న వ్యాపారులకు జేఏసి నాయకులు నచ్చజెపుతూ రోడ్డుకు ఇరువైపులా ఎలాంటి సంత జరపవద్దని స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందున్నట ంవంటి అంతర్గత రోడ్లలో సంతను ఏర్పాటుచేసుకోవాలని వ్యాపారులకు సూచించారు. దీంతో సానుకూలంగా స్పందించిన వ్యాపారులు రోడ్డుపై ట్రాఫిక్ జామ్ సమస్య ఏర్పడకుండా సంతను లోపలి దారులలోఏర్పాటు చేశారు. దీంతో జేఏసీ నాయకుల పనితీరుపై వాహనదారులు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ



కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు పీట్ల మల్లేష్, గౌరవాధ్యక్షులు పటేల్ గోపాల్ గౌడ్, ప్రధాన కార్యదర్శి విట్టల్, మీడియా సెల్ కన్వీనర్ సుగ్రీవుడు ముదిరాజ్ , నాయకులు కూచిపూడి భాస్కర్, అంబాదాస్, మహిళా అధ్యక్షురాలు పూలమ్మ, ఉపాధ్యక్షురాలు సంధ్యారెడ్డి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సెక్యూరిటీ గార్డ్ కార్మికురాలికి రావలసిన వేత్తనం ఇప్పించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి )**కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గాంధీనగర్ ఇండస్ట్రీ ఏరియాలోని "ఎస్ ఆర్ ఎఫ్" సెక్యూరిటీ కంపెనీ లో సెక్యూరిటీ గాడ్స్ గా గత కొన్ని సంవత్సరాల నుంచి పని చేస్తున్నా, మహిళా సెక్యూరిటీ సరిత కార్మికురాలు, కొన్ని అనివార్య కారణాలవల్ల డ్యూటీ మానేయడం జరిగింది... మహిళా సెక్యూరిటీ సరితకి రావలసిన గత సంవత్సరం 2025, లో సెప్టెంబర్ నెల మొత్తం వేతనం19500/-" రూపాయలు ఇవ్వాల్సి ఉండగా, ఎస్ ఆర్ ఎఫ్, సెక్యూరిటీ మేనేజ్ మెంట్ మహిళా సెక్యూరిటీ కి వేత్తనం ఇవ్వకుండా మహిళా సెక్యూరిటీ అని చూడకుండా కార్మికురాళ్ల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ పంపించేవాడు సెక్యూరిటీ కార్మికురాలికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి సెక్యూరిటీ మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి కార్యాలయం వద్దకు వెళ్లి సెక్యూరిటీ మహిళా కార్మికురాలు కి జరిగిన అన్యాయం గురించి వివరించారు, వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన "ఎస్ ఆర్ ఎఫ్" సెక్యూరిటీ మేనేజ్ మెంట్ దగ్గరికి వెళ్లి మహిళ సెక్యూరిటీ సరిత కి, గత సంవత్సరం "19500" వేత్తనం రావాల్సి ఉండగా వెంటనే మాట్లాడి, కార్మికురాలు సరితకి రావాల్సిన వేత్తనం ఇప్పించడం జరిగింది... మహిళా సెక్యూరిటీ కార్మికురాలు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు... ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ పాల్గొన్నారు.

## ఎన్నా చెరువు" కంచె నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**-స్థానిక కాలనీవాసులకు ఆహ్లాదకర వాతావరణాన్ని అందించేలా చెరువును సుందరీకరించాలని అధికారులకు ఆదేశం**

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి )** 132 - జీడిమెట్ల డివిజన్ "ఎన్నా చెరువు" కంచే నిర్మాణ పనులను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పరిశీలించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... చెరువు పైవున్న రోడ్డును స్థానిక కాలనీ వాసులకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేసి, రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాలను పక్కకు మార్చి కంచె నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.చెరువులో ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే మురుగు కలవకుండా ప్రత్యామ్నాయ మార్గాలను చర్యలను చేపట్టి ఎన్నా చెరువులో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఏర్పాటు చేసే విధంగా చెరువును



సుందరీకరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ రామకృష్ణ, డిఈ వీరారెడ్డి, ఏఈఈ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయం లో ప్రజావాణి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి**

మల్కాజిగిరి నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో ఉదయం 10.30 గం.ల నుండి మధ్యాహ్నం 1 గం. ల వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడినది. కమిషనర్, ఎం ఎం సి టి వినయ్ క్రిష్ణారెడ్డి తో పాటు అన్నీ విభాగాల విభాగాధిపతులు పాల్గొన్నారు. ప్రజావాణిలో మొత్తం 25 పిర్యాదులు నమోదు చేయబడ్డాయి. అందులో పట్టణ ప్రణాళికా విభాగానికి సంబందించి 13 పిర్యాదులు, ఇంజనీరింగ్ విభాగానికి సంబందించి 09 పిర్యాదులు, పరిశుధ్యయనికి సంబందించి 1, వీధి దీపాలకు సంబందించి 1, ఏంటోమాలజీ విభాగానికి సంబందించి 1 పిర్యాదులు నమోదు చేయబడ్డాయి.



# ప్రగతి నగర్ 1లో నెలకొన్న త్రాగునీరు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలి

**-ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ ని, అధికారులను కలసిన ప్రగతి నగర్ వన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మాచర్ల విష్ణు**



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి) :**శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ వన్ ప్రాంతంలో నెలకొన్న తాగునీటి కొరత, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సమస్యలపై స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రగతి నగర్ వన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మాచర్ల విష్ణు స్థానిక ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ ఆరికెపూడి గాంధీని, వాటర్ వర్క్స్ అధికారులను కలిసి సమస్యలను వివరించారు. ప్రగతి నగర్‌లోని రోడ్ నెంబర్--2, రోడ్ నెంబర్--3, రోడ్ నెంబర్--5 ప్రాంతాల్లో తాగునీటి సరఫరా సక్రమంగా లేకపోవడం, అండర్ గ్రౌండ్ లైన్లలో తరచుగా సమస్యలు తలెత్తడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు. ముఖ్యంగా ఎండాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో నీటి కొరత మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి డివిజన్ వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ హరిశంకర్, డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీనివాస రాజు, వివేకానంద నగర్ సెక్షన్ మేనేజర్ ప్రియాంకలతో కూడిన అధికారులను కలసి సమస్యలపై చర్చించారు. ప్రాంతంలో తక్షణ చర్యలు తీసుకుని శాశ్వత పరిష్కారం చూపాలని అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు మాచర్ల విష్ణు మాట్లాడుతూ "ప్రజలకు తాగునీరు ప్రాథమిక అవసరం. ఎండాకాలం ప్రారంభమయ్యేలోపు సమస్యలను పరిష్కరించకపోతే ఇబ్బందులు మరింత పెరుగుతాయి" అని అన్నారు. చీఫ్ అడ్వైజర్ శ్రీరాముల వెంకటేష్, ప్రధాన కార్యదర్శి రఘు గౌడ్, కోశాధికారి ఆర్. శంకర్ రావు, బాలరాజు, అనిత, వాణి తదితర కమిటీ సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీ సమస్యలను గమనించి సంబంధిత అధికారులతో చర్చించి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం. స్థానికులు సమస్యల పరిష్కారంపై వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**నూతనంగా ఏర్పడిన సైబరాబాద్ ను సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళతాం**

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి) :**మాదాపూర్ లోని న్యాక్ బిల్డింగ్ సైబరాబాద్ నగర పాలక సంస్థ కార్యాలయంలో నూతనంగా ఏర్పాటైన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తొలి కమిషనర్‌గా ఐఏఎస్ అధికారి జి. సృజన బాధ్యతలు స్వీకరించిన శుభసందర్భంగా పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. సత్యం శ్రీరంగం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ హైదరాబాద్ ప్రగతి ప్రస్థానంలో సరికొత్త అధ్యాయం మొదలైందని గొప్ప చరిత్ర కలిగిన మహానగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నది అని అన్నారు. పరిపాలన సౌలభ్యం, వేగవంతమైన అభివృద్ధి కోసం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జీహెచ్‌ఎంసీని మూడు స్వతంత్ర కార్పొరేషన్లుగా విభజించింది అని అన్నారు. కొత్తగా ఏర్పడిన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రభుత్వ ఆలోచన విధానాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లని,



కూకట్ పల్లి నియోజకవర్గంలో అక్రమ కట్టడాలను అరికట్టాలని, రోడ్ల మరమత్తులు, చెరువుల సుందరీకరణ, పార్కుల అభివృద్ధి వంటి అంశాల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. దీనిపై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన ఐఏఎస్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

# పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయిస్తా

## వర్షపు నీటి కాలువ నిర్మాణ పనులను పరిశీలించిన వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి) :**శేరిలింగంపల్లి నియోజకవర్గం, శంషిగూడ డివిజన్ పరిధిలోని మహంకాళి నగర్ ఆశా నగర్ హైటెన్సన్ లైన్ రోడ్డు లోని నూతనంగా నిర్మిస్తున్న వర్షపు నీటి కాలువ (బాక్స్ డ్రైన్) నిర్మాణ పనులు తాత్కాలికంగా నిలిపివేసారని కాలనీ ప్రజలు డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా వారు సమస్యను స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి వరద నీటి కాలువ నిర్మాణ పనుల పురోగతి గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్ అధికారుల అనుమతుల కోసం పనులకు తాత్కాలికంగా అంతరాయం ఏర్పడిందని, టౌన్ ప్లానింగ్ శాఖ అధికారులతో మాట్లాడడం జరిగిందని, వారు కూడా సానుకూలంగా స్పందించారు కాబట్టి త్వరలో వరద నీటి కాలువ నిర్మాణ పనులు పునఃప్రారంభిస్తారని వెంకటేష్ గౌడ్ కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. వర్షపు నీటి కాలువ నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులకు తెలియచేసారు. కార్యక్రమంలో పోశెట్టిగౌడ్, అగ్రవాసు, సత్యనారాయణ, మహేష్, పుల్లారావు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటర్ హాల్టికెట్లు ఇవ్వకుంటే ఆందోళన తప్పదు

**బిఆర్ఎస్వి నేత అశ్వంత్ కుమార్ హెచ్చరిక**



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి) :** ఇంటర్మీడియట్ పరీక్షల సందర్భంగా విద్యార్థులు పరీక్షలు రాయకుండా హాల్ టికెట్ ఇవ్వట్లేదు అనే సమాచారం మేరకు సోమవారం బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు అశ్వంత్ కుమార్ స్థానిక బి ఆర్ ఎస్ వి నాయకులు తో కలిసి వివిధ కార్పొరేట్, ప్రవేట్ కళాశాలల యజమాన్యాలను కలిసారు. హాల్ టికెట్స్ ఇవ్వని పలు విద్యా ర్థులకు దగ్గరుండి హాల్ టికెట్లు ఇవ్వాలని సంస్థ యాజమాన్యాన్ని విజ్ఞప్తి మేరకు ఇప్పిం చారు. ఈ సందర్భంగా అశ్వంత్ కుమార్ మాట్లాడుతూ ఏ ఒక్క విద్యార్థికి హాల్ టికెట్ ఆపకుండా ప్రతి ఒక్కరికి ఇవ్వాలని యజమాన్యాలకు డిమాండ్ చేశారు. ఫీజుల కోసం హాల్ టికెట్లు ఆపకుండా విద్యార్థులకుసహకరిం చాలని, లేని పక్షంలో కళాశాలల ముందు ఆందోళన కార్యక్రమాలు తప్పవని ప్రవేట్ కార్పొరేట్ జూనియర్ కళాశాల యజమాన్యాలకు హెచ్చరించారు.

# ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

**- మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్**



**చేవెళ్ల ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండల పరిధిలోని పలు గ్రామాలలో భూమి పట్టాదారు పాస్ పుస్తకాలు కలిగి ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్ తెలిపారు. చేవెళ్ల మండల కేంద్ర పరిధిలో మొత్తం 32,650 మంది రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్‌కు అర్హులుగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు 15,350 మంది రైతులు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోగా, మిగిలిన 17,300 మంది రైతులు త్వరితగతిన రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ రైతు సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. రిజిస్ట్రేషన్ చేసుకునే సమయంలో రైతులు తమ భూమి పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్ తప్పనిసరిగా వెంట తీసుకురావాలని సూచించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియను సమీప వ్యవసాయ విస్తరణ అధికారి కార్యాలయంలో గానీ, లేదా మీసేవ కేంద్రాలలో గానీ పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. రిజిస్ట్రేషన్ పూర్తి చేసిన రైతులకు 12 అంకెల యూనిక్ ఐడీ నంబర్ అందజేయబడుతుందని, ఆ నంబర్ ఉన్న రైతులకు మాత్రమే ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు వర్తిస్తాయని మండల వ్యవసాయ అధికారి స్పష్టం చేశారు.

## శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వానం అందజేత





**తలకొండపల్లి ఫిబ్రవరి23 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని దేవుని పడకల్ గ్రామంలో స్వయంభువుగా వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వచ్చే నెల 02నుండి ప్రారంభమై 9వరకు నిర్వహించడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్ తెలిపారు.ఈ బ్రహ్మోత్సవాలకు హాజరుకావాల్సిందిగా కోరుతూ తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును ఆయన నివాసంలో దేవుని పడకల్ గ్రామ సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్ అధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ తలకొండపల్లి మండల అధ్యక్షుడు కుమ్మరి శంకర్,బిసి సంఘం తలకొండపల్లి చైర్మన్ గుజ్జురి రాఘవేందర్ మరియు నాయకులతో కలిసి సోమవారం హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిసి శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది.అలాగే దేవుని పడకల్ గ్రామ సర్పంచ్ కానుగుల అనిత మల్లేష్ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మీద తమకున్న అభివ ానంతో తను స్వయంగా రాసి పాడిన పాట రావాలే..రావాలే....సార్ అనే ఆడియో సీడీని మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు,కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ చేతుల మీదుగా సీడీని ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్‌ను వారు అభినందించారు. అలాగే శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరవుతామని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కుమ్మరి శంకర్,తలకొండపల్లి బిసి సంఘం అధ్యక్షులు గుజ్జరి రాఘవేందర్,దేవుని పడకల్ గ్రామ ఉపసర్పంచ్ అంబటి వెంకటేష్,వార్డు సభ్యులు స్వామి గౌడ్,కాడమోని రాము,అంబటి లక్ష్మయ్య,రాజమోని శ్రీను,మంజుల శ్రీనివాసులు,మద్దూరి సత్యం,అంబటి నరసింహా,రావిచెడ్ మల్లేష్,మద్దూరి శ్రీకాంత్,కానుగుల యాదగిరి,గుంటి గణేష్,మద్దూరి వెంకటేష్,శ్రీకాంత్,మల్లేష్,కాడమోని బాలయ్య,అంబటి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ షీలా ఫోం యూనియన్ జనరల్ బాడీ సమావేశం



**మేడ్చల్, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):** మేడ్చల్ ప్రాంతంలోని కార్మికులకు ఎక్కడ సమస్య వచ్చినా బీ ఆర్ టి యు ముందుండి పరిష్కరిస్తుందని లేబర్ బోర్డు మాజీ చైర్మన్ పి.నారాయణ అన్నారు. మేడ్చల్ పట్టణంలో షీలా ఫోం కార్మికుల జనరల్ బాడీ సమావేశం బీ ఆర్ టి యు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సంబు ప్రభాకర్ ఆద్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న పి.నారాయణ మాట్లాడుతూ షీలా ఫోం కెపెనీలో గతంలో యూనియన్ స్థాపించడమే కాకుండా యాజమాన్యంతో మాట్లాడి కార్మికులకు మంచి వేతనాలు అందించేలా ఒప్పందం చేయడం జరిగిందని తెలిపారు. ఇలా ఎన్నో సమస్యలు పరిష్కరించామన్నారు. ప్రస్తుతం 2వ వేతన ఒప్పందం కూడా విజయవంతం చేసి తీరుతామని తెలిపారు. కార్మికులు ఐఖ్యమత్యంతో ఉండాలని, కార్మికులందరికి అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ టి యు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సంబు ప్రభాకర్, యూనియన్ జనరల్ సెక్రటరీ సిరాజుద్దిన్, శ్రీనాధ్, బూమునాయుడు, స్మరణ్ కుమార్, రమేష్, కుమార్, జయ, జ్యోతి, లంక ఎర్రయ్య, షీలా ఫోం కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# గుడుల వెలుగు... బడుల చీకటి!

**చేవెళ్ల ప్రజా జ్యోతి** దేశం ఎటు సాగుతోంది? భవిష్యత్తును నిర్మించేది భక్తి ప్రదర్శనలా? లేక విద్యా వికాసమా? ఇటీవల దేశవ్యాప్తంగా కనిపిస్తున్న దృశ్యం ఒక ఆందోళనకరమైన వాస్తవాన్ని చెబుతోంది--- గుడులు వెలుగొందుతున్నాయి, బడులు వెలవెలబోతున్నాయి. ఇటీవలి సంవత్సరాల్లో దేవాలయాల నిర్మాణం ఊపందుకుంది. భారీ విరాళాలు, విశాల నిర్మాణాలు, ఆర్భాట ప్రారంభోత్సవాలు--- ఇవన్నీ సామాన్యమైపోయాయి. భువనగిరిలో నిర్మించిన స్వర్ణగిరి దేవాలయం వంటి ఉదాహరణలు భక్తి పేరుతో భారీ నిర్మాణాల వైపు సమాజం ఎంత వేగంగా పరిగెడుతోందో చూపిసు ్తన్నాయి. భక్తి వ్యక్తిగత విశ్వాసం. కానీ భక్తిని వ్యాపారంగా మలచడం సమాజానికి ఎంతవరకు మేలు? దేశంలో అధికారికంగా గుర్తించిన దేవాలయాల సంఖ్య లక్షల్లో ఉంది. అనధికారికంగా ఉన్నవి కలిపితే ఆ సంఖ్య మరింత పెరుగుతుంది. ఇదే సమయంలో ప్రభుత్వ పాఠశాలలు మూతపడుతున్నాయనే వాస్తవం మన కళ్ల ముందుంది. గ్రామాల్లో ఒకప్పుడు పిల్లల కిలకిలలతో కళకళలాడిన పాఠశాల భవనాలు ఇప్పుడు తాళాలు వేసుకుని నిలబడి ఉన్నాయి .ఖణ×ూజు గణాంకాల ప్రకారం గత ఐదేళ్లలో వేలాది పాఠశాలలు మూతపడ్డాయి. ఇంకా లక్షలాది పాఠశాలల్లో విద్యుత్ సౌకర్యం లేదు. శిథిలావస్థలో భవనాలు, ఉపాధ్యాయుల కొరత, సాంకేతికతకు అనుగుణమైన మార్పుల లేమి--- ఇవన్నీ ప్రభుత్వ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నాయి. అడ్మిషన్లు తగ్గిపోతున్నాయి. తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్నారు. ఇక్కడ ప్రశ్న ఒక్కటే--- సమాజానికి ప్రాధాన్యత ఏమిటి? దేవుడు విరాళాలు అడగడు. కానీ పాఠశాల మాత్రం సహాయం కోరుతోంది. "మానవసేవే మాధవసేవ" అనే మాట మన సంస్కృతిలో ఉంది. గ్రామ పాఠశాలకు కంప్యూటర్ ల్యాబ్ నిర్మించడం, మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం, **లైబ్రరీ ఏర్పాటు చేయడం--- ఇవి నిజమైన సేవ కాదా?**

ప్రభుత్వాల బాధ్యత మరింత గంభీరమైనది. విద్య ప్రతి పౌరుడి హక్కు. కానీ పాలకులు మారినా ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఎందుకు మారడం లేదు? ఎన్నికల వాగ్దానాలు ఎక్కడ? నాణ్యమైన విద్య ఎక్కడ? ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కఠిన నిర్ణయాలు తీసుకోకుండా అభివృద్ధి ఎలా సాధ్యం? దేశం ఇతర దేశాలతో పోటీ పడాలంటే విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు అవసరం. నర్సరీ నుంచే నాణ్యమైన బోధన, ఇంగ్లీష్ మాధ్యమం, డిజిటల్ ల్యాబ్స్, శిక్షణ పొందిన ఉపాధ్యాయులు--- ఇవి కనీస అవసరాలు. విద్యపై పెట్టుబడి పెట్టని దేశం భవిష్యత్తుపై ఆశలు పెట్టుకోలేను.గుడులు సమాజానికి ఆధ్యాత్మిక శక్తి ఇస్తాయి. కానీ బడులు దేశానికి బుద్ధి, భవిష్యత్తు ఇస్తాయి. గుడులు నిర్మించడం తప్పు కాదు. కానీ బడులు బలహీనపడితే దేశం బలపడదు. ఇప్పుడు సమాజం, ప్రభుత్వం రెండూ తమ ప్రాధాన్యతలను పునః సమీక్షించుకోవాల్సిన సమయం వచ్చింది. దేశ భవిష్యత్తు దేవాలయ గోపురాల ఎత్తులో కాదు--- పాఠశాల తరగతి గదుల్లో నిర్ణయించబడుతుంది.



**కే. వెంకటేష్**
**ఎంఏ జర్నలిజం రెండవ సంవత్సరం**
**సురవరం ప్రతాప్ రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం**

# వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ ఇవ్వాలి

**రెట్టింపు కార్డులు ఇస్తామని ఉన్నవాటిలో కోతలు**
**జీవో 252ని సవరించాలి**
**ప్రభుత్వం జర్నలిస్టుల పట్ల సానుకూల నిర్ణయం తీసుకోవాలి**
**ప్రభుత్వం నుంచి స్పష్టత వచ్చే వరకు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ నియామక ప్రక్రియను నిలిపి వేయాలి**
**తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో భవిష్యత్తు ఉద్యమాలను ఉధృతం చేస్తాం**
**జిల్లా రెవిన్యూ అధికారి సంగీత, డీపీఆర్వో బాలేశ్వరి కి వినతి అందజేత**
**టిడబ్ల్యూజెఎఫ్ రంగా రెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జర్నలిస్టుల ధర్నా**
**జిల్లా నలుమూలల నుంచి బారి సంఖ్యలో హాజరైన జర్నలిస్టులు**
**రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శేరిబాయి గణేష్, మైల సైదులు**




**మహేశ్వరం, కలెక్టరేట్ ఫిబ్రవరి 23,(ప్రజా జ్యోతి)** వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ఎదుట, డెస్క్ జర్నలిస్ట్ లకు , వర్కింగ్ జర్నలిస్టుల అందరికి ప్రభుత్వ గుర్తింపు కార్డును ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్నాకు చేపట్టారు. ఈ ధర్నా కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘు హాజరైయారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు గణేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని, రెట్టింపు అక్రిడిటేషన్ కార్డులు ఇస్తామని చెప్పి నేడు ఉన్నవాటిలో ఎందుకు కోతలు విధిస్తుదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జర్నలిస్టులను ఉద్ధరిస్తున్నామని చెప్పుకుంటూ కొత్త జీవోలు తీసుకొచ్చి వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వకుండా కొత్త సమస్యలు సృష్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫేక్ జర్నలిస్టులను ఏరి వేత పేరుతో వర్కింగ్ జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. నియోజకవర్గం మున్సిపాలిటీ మండలలో పనిచేసే జర్నలిస్టులతో పాటు డెస్క్ లో పనిచేసే వారికి కూడా అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వర్కింగ్ జర్నలిస్టులకు అన్యాయం జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. జీఓ 252 సవరించాకే అక్రిడిటేషన్ కమిటీని నియమించాలని జిల్లా అద్యక్ష, కార్యదర్శులు ఎస్. గణేష్, యం. సైదులు జిల్లా కలెక్టర్, డీపీఆర్వో లను డిమాండ్ చేశారు. ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 252 వర్కింగ్ జర్నలిస్టులు నష్ట పోతున్నార న్నారు. జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వకుండా కోతలు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు. పనిచేసే జర్నలిస్టు అక్రిడేషన్ కార్డులు తప్ప మరి ఏవి కూడా ప్రభుత్వం ఇవ్వలేని పరిస్థితులు ఉన్నాయని తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం అక్రిడేషన్ కార్డులను సైతం ఇవ్వకుండా ఏండ్ల పాటు పనిచేస్తున్న జర్నలిస్టులను అవమానాల పాలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదే విధంగా ప్రెస్ అకాడమీ చైర్మన్ మరోసారి వర్కింగ్ జర్నలిస్టులకు జరుగుతున్న అన్యాయాన్ని దృష్టిలో పెట్టుకుని వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డు లు వచ్చేలా జీవో ను సవరించిన తర్వాతే అక్రిడిటేషన్ కమిటీని నియమించాలని లేదంటే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం డిఆర్ఓ, డీపీఆర్వో లకు వినతిపత్రం అందజేశారు.జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులను అందించాలని డిమాండ్ చేస్తూ సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర శేఖర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిలువేరు సురేష్, ఎండి కాజా పాషా, జిల్లా డెస్క్ జర్నలిస్ట్ లు సంఘం రాష్ట్ర నాయకులు అజయ్ కుమార్, రాజేందర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేష్, సుదర్శన్, మణి, నర్సింహారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు క్రాంతి, అంజి, శ్రీశేలం, శ్రీనివాస్, శివ, నియోజకవర్గాల అధ్యక్ష కార్యదర్శులు పల్లటి జగన్, రాఘవేందర్ గౌడ్, శంకర్, సురేందర్, మహేశ్వరం నియోజకవర్గం తడక నర్సింహా, భూచ్చన్న, భగవంతు, జర్నలిస్ట్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు కాంగ్రెస్ నేతలకు అప్పగింపా? సున్నం చెరువులో ఉద్రిక్తత

### సున్నం చెరువు భూములపై కబ్జాల కలకలం... హైడ్రా అధికారులపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తీవ్ర ఆరోపణలు





**కూకట్ పల్లి, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి) :**సున్నం చెరువు భూముల కబ్జాల ఆరోపణలపై స్థానికంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. చెరువు పరిధిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ కాలనీ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ సభిహ గౌసుద్దిన్‌తో కలిసి సున్నం చెరువు అభివృద్ధి పనులను పరిశీలించారు.

**కబ్జాలకు హైడ్రా మద్దతు ఇస్తోందా?**

పరిశీలన అనంతరం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తీవ్ర ఆరోపణలు చేశారు. సున్నం చెరువులోని ప్రభుత్వ భూములను కబ్జాదారులకు వదిలేసి హైడ్రా అధికారులు ఫెన్సింగ్ వేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ భూములను కాంగ్రెస్ పెద్దలకు అప్పగించే విధంగా అధికారుల పని తీరు ఉందని ఆయన అన్నారు. అల్లాపూర్ సర్వే నెంబర్ 30లో ఉన్న ప్రభుత్వ భూమికి ఇరిగేషన్, జీహెచ్ఎంసీ అధికారులు రూ.47 లక్షల వ్యయంతో ఫెన్సింగ్ వేసినప్పటికీ, ఆ ఫెన్సింగ్‌ను తొలగించి మళ్లీ హైడ్రా అధికారులు కోట్ల రూపాయల విలువైన భూములను కాంగ్రెస్ నేతలకు అప్పగించేందుకు కొత్త ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంలో ఉన్న ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.

అధికారుల ఏకపక్ష ధోరణి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు సమయం అడిగినా హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించడం లేదని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రభుత్వ కాలంలో హైదరాబాద్ చెరువులు, కుంటలను అభివృద్ధి చేశారని, మునిసిపల్ మంత్రిగా కల్వకుంట్ల తారక రామారావు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి ప్రజలకు తెలియకుండా లైట్లు కూడా వెలగనీయకుండా చేస్తున్నారని ఆరోపించారు. ప్రశ్నిస్తే కేసులా? ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం, ఇబ్బందులకు గురిచేయడం రేవంత్ రెడ్డి సర్కార్ పనితనమా అని ఆయన ప్రశ్నించారు. 2017లో ప్రభుత్వ భూములను రక్షించేందుకు అధికారులు ఫెన్సింగ్ వేశారని, ఇప్పుడు కాంగ్రెస్ నేతలు అధికారులను అడ్డంగా పెట్టుకుని కబ్జాలు చేస్తున్నారని ఆరోపించారు.

**పేదల ఇళ్ల కూల్చివేతపై ఆగ్రహం?**

మూసీ నదిపై గాంధీ విగ్రహ నిర్మాణం పేరుతో 498 ఇళ్లను కూల్చివేయడంపై కూడా ఎమ్మెల్యే అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములు ఉన్న చోట విగ్రహాన్ని నిర్మిస్తే సమస్య ఏమిటని ప్రశ్నించారు. పేదల ఇళ్లను కూల్చి పెద్దలకు ఆస్తులు కూడబెట్టడమే హైడ్రా అధికారుల పనితనమా అని విమర్శించారు. హద్దులు మార్చినట్లేనా? సున్నం చెరువు అభివృద్ధి విషయంలో స్థానికులను తీసుకుని హైడ్రా కమిషనర్‌ను కలిసినప్పుడు గుట్ట వరకు ఎఫ్‌టిఎల్ స్థలాలను రక్షిస్తామని, మంచి రోడ్డు వేసి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారని, ఇప్పుడు ఆ స్థలాన్ని చెరువు పరిధి నుంచి తప్పించి ఫెన్సింగ్ వేయడం ఎందుకని ప్రశ్నించారు. హద్దులు ఎలా మార్చారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సున్నం చెరువులో కాంగ్రెస్ పార్టీ నేతలు కబ్జాలకు పాల్పడితే చూస్తూ ఊరుకోమని, హైడ్రా కమిషనర్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకుని పేదలను రోడ్డుపాలు చేయవద్దని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ ఘటనపై రాజకీయ వర్గాల్లో చర్చలు ముమ్మరమయ్యాయి. స్థానికులు మాత్రం సున్నం చెరువు భూముల రక్షణ కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# వైద్య సిబ్బంది మెరుగైన వైద్య సేవలు అందించాలి

- సర్పంచ్ మస్కు అనిత శరణం
- ప్రభుత్వ ఆసుపత్రి సందర్శన వైద్యులతో సౌకర్యాల ఆరా
- ఎమ్మెల్యే సహకారంతో ప్రభుత్వ దృష్టికి సమస్యలు
- తరచూ కుక్కల దాడులు మళ్లీ మొదటికొచ్చిన సమస్య



**యాచారం, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ ఆసుపత్రి పిహెచ్సి నుండి సిహెచ్సికి మారిన క్రమంలో సిబ్బంది, వైద్య సౌకర్యాల కల్పించే విషయమై ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సహకారంతో ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి వైద్య విధాన పరిషత్ కు లేఖ రాసినట్టు సర్పంచ్ మస్కు అనిత శరణం తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని యాచారం సర్పంచ్ సందర్శించి ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలపై వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో మరిన్ని మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించేలా ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సహకారంతో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేలా సన్నాహాలు చేస్తున్నామన్నారు. శిశువు మరణంతో వైద్య సిబ్బంది వైద్య సేవలు అందించడంలో విఫలమయ్యారన్నది స్పష్టమవుతుందన్నారు. ఇకమీదట వైద్య సిబ్బంది ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సమస్యలు ఏమైనా తమ దృష్టికి తేవాలని చెప్పారు. తరచూ కుక్కల దాడులతో సమస్య మళ్ళీ మొదటికి వచ్చిందని మూడు రోజులుగా వీధి కుక్కలు పిల్లలపై, పెద్దలపై తరచూ దాడులు చేస్తున్నాయని కుక్కలను నియంత్రించేలా వైద్య అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకొని కుక్కల సమస్యలు వరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు సాజిద్, జోగు అంజయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మస్కు నరసింహ, కాంగ్రెస్ నాయకులు మస్కు రమేష్, చింతల సాయిలు, సూపరిండెంట్ డాక్టర్ నవీన్ కుమార్, డాక్టర్లు మృదుల, శాంతికుమారి పాల్గొన్నారు.



## బహదూర్‌పల్లిలో భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవానికి హాజరైన కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్, బహదూర్‌పల్లి 294వ డివిజన్‌లో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం మరియు మహా జాతర మహోత్సవం కార్యక్రమంలో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్-- మల్కాజ్‌గిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి , బహదూర్‌పల్లి మాజీ సర్పంచ్ మైసి శ్రీనివాస్ ,అక్కినబోయిన కొమురయ్య యాదవ్, అక్కినబోయిన కుమార్ యాదవ్ , ఎల్లు సత్యనారాయణ, రంగయ్య, రాహుల్ దుడ్డు, నర్సింగ్ రావు మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఇందుమూలాముగా తెలియజేయునది ఏమనగా ఈ రోజు శ్రీ సుధాకర్,



**జిల్లా క్రీడాల అధికారి తేదీ 28-2-2026** నా పదవి విరమణ గా జిల్లా అధికారులు, తూగో సంఘము ఆధ్వర్యంలో తను చేసిన సేవలను కొనియాడుతూ తనకు అభినందన సభ నిర్వహించారు ఇట్టి కార్యక్రమంనికి జిల్లా కలెక్టర్ గారు ముఖ్యతిధిగా హాజరై తనను అభినందించడం జరిగింది, ఆలాగే సీఐ కృష్ణయాదవ్, అధ్యక్షులు, ౧+ూ, హైదరాబాద్ జిల్లా వారు ఈ కార్యక్రమనికి హాజరై జిల్లాకు జిల్లా ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు ఇంకనూ ఈ కార్యక్రమంనికి జిల్లా అధికారులు శ్రీ కొట్టాజీ, ఆశన్న, పవన్, రాజేందర్, వెంకట్, జగన్నాథ్రావు, రోహిణి, ఇందిరా, వందన ఆలాగే కలెక్టరేట్ సిబ్బంది, రామకృష్ణ, =ఋూ తదితరులు పాల్గొన్నారు

## హైడ్రా కమిషనర్ ఏ వి రంగనాధ్ ని కలిసిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రేస్ పార్టీ నాయకులు



**మహేశ్వరం, ఫిబ్రవరి 23,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం లోని శంషాబాద్ జోన్ బడంగ్ పేట్ సర్కిల్ 61వ డివిజన్ లోని నాదర్ గుల్ ఓల్డ్ విలేజ్ లోని గ్రీన్ హోమ్స్ కాలని లో నాలా ని అక్రమంగా మూసివేసి లేఔట్ చేసిన హరిమోహన్ రెడ్డి పైన కఠిన చర్యలు తీసుకోవాలని, అక్కడ అక్రమంగా పైప్ లైన్ వేసి మూసివేసిన నాలా ని ఓపెన్ చేయాలి అని, అలాగే కబ్జాలకు గురైన దాదాపు 109ఎకరాల సున్నం చెరువుని కాపాడాలని కోరడం జరిగింది, స్మందించిన కమిషనర్ గారు అక్కడ సాటిలైట్ ద్వారా నాలా మ్యాప్ ని ఓపెన్ చేసి 2001 లో ఎలా వున్నది, ప్రస్తుతం ఎలా వున్నది అని స్పెషల్ టీం కి చూపించారు, మ్యాప్ ఆధారంగా స్పెషల్ టీం తో త్వరలో వొస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ హనుమంత్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు వల్లపు సుభాన్ యాదవ్,మహేశ్వరం నియోజకవర్గం యూత్ కాంగ్రేస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ అంకంగారి వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు ఆనంద్ రెడ్డి, బంగారి అశోక్, కుమార్ యాదవ్, యాతం సాయి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి

### వెనక నుండి ఢీకొట్టిన కాంటైనర్

### అక్కడికి అక్కడే మరణించిన ఉదయ్ కిరణ్





**షాబాద్ ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి )**షాబాద్ మండల పరిధిలోని నాగర్ గూడ చౌరస్తాలో ఆదివారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. షాబాద్ సిఐ కాంతారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... హైతాబాద్ గ్రామానికి చెందిన దాసరి అజయ్ (19),హైదర్ గూడా ఉదయ్ కిరణ్ (20), ఎండి అజాన్ (19) ముగ్గురు కలిసి ద్విచక్ర వాహనంపై చేవెళ్ల నుండి హైతాబాద్ కు వస్తుండగా మార్గం మధ్యలో నాగర్ గూడ చౌరస్తాలో ఆదివారం అర్ధరాత్రి అందాజా 12:30 గంటల సమయంలో వెనకాల నుండి వచ్చిన కంటైనర్ లారీ ఢీ కొట్టడంతో దాసరి అజయ్, హైదర్ గూడా ఉదయ్ కిరణ్ అక్కడికక్కడే మరణించారు. తీవ్రంగా గాయపడిన ఎండి అజాన్ ను అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతి చెందిన వ్యక్తుల డెడ్ బాడీలను చేవెళ్ల లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు హైదర్ గూడా ఉదయ్ కిరణ్ తండ్రి రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు షాబాద్ పోలీసులు కేసును నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## రవీంద్రభారతిలో ఈశ్వరి బాయి అవార్డు ప్రదానం -- జేబీ రాజుకు ఘన సన్మానం



**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి )** సామాజిక కార్యకర్త దళిత నాయకురాలు ఈశ్వరి బాయి అవార్డు అందుకుంటున్న అంబేద్కర్ పులే సిద్ధాంతకర్త రాష్ట్రీయ దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జేబీ రాజు సభకు కదిలి వెళ్దాం సూరారం అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావ్ భవన్లో దళిత ఐక్యవేదిక భవన్ చైర్మన్ జేమ్స్ ఆధ్వర్యంలో సమావేశం జరిగినది సామాజిక కార్యకర్త మాజీ ఎమ్మెల్యే రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షురాలు శ్రీమతి ఈశ్వరీబాయి అవార్డును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున అంబేద్కర్ జ్యోతిరావు పూలే సిద్ధాంతవాది అఖిల భారత రాష్ట్రీయ దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జై బి రాజు రేపు 24 ఫిబ్రవరి 2026 సాయంత్రం ఐదు గంటలకు రవీంద్రభారతిలో అవార్డు అందజేస్తున్నారు జేబీ రాజుగారు అంబేద్కర్ సిద్ధాంతాలపై లండన్ యూనివర్సిటీలో 14 గంటలు నిరంతరంగా మాట్లాడి వరల్డ్ గిన్నిస్ బుక్ లో ఎక్కారు జేబీ రాజు జీవితమంతా దళితుల సంక్షేమం కోసం పోరాడుతూ చుండూరు దళిత దళితుల ఊచకోతలు జరిగినప్పుడు స్పందించి అనేక ఉద్యమాలు నిర్వహించారు నిరంతరం అంబేద్కర్ పూలే సిద్ధాంతాలను ప్రజల వద్దకు చేర్చుతూ బడుగు బలహీన వర్గాలు ఎస్సీ ఎస్టీ మైనార్టీలు ఐక్యతకు నిరంతరంగా కృషి చేస్తున్న అఖిలభారత రాష్ట్రీయ దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జేబీ రాజు ఈశ్వర్ భాయ్ ట్రస్టు చైర్మన్ గీతా రెడ్డి ఈశ్వర్ భయ్ అవార్డును జేబీ రాజు అందిస్తున్నందుకు కుత్బుల్లాపూర్ దళిత సంఘాలు ఐక్య వేదిక సూరారం అంబెద్కర్ జగ్జీవన్ రామ్ భవన్ లో చేబీరాజుకు ఘనంగా సన్మానించి రేపు జరిగే రవీంద్రభారతిలో మహాసభకు తరలివస్తామని తరలిరావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అఖిల భారత రాష్ట్రీయ దళిత సేన ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ నేషనల్ దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ బుధాల అమర్ బాబు రాష

## దుర్గం చెరువు జాతరలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య



**మోమిన్ పేట్ ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి)** మోమిన్‌పేట్ మండలం పరిధిలోని దుర్గం చెరువు గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవాలు గ్రామంలో భక్తి శ్రద్ధలతో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య ముఖ్య అతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర వేడుకల సందర్భంగా గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా నిర్వహించిన అగ్నిగుండం, పూజా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాల్లో గడ్డం అనన్య పాల్గొని భక్తులతో కలిసి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామ దేవాలయాల అభివృద్ధికి అవసరమైన సహకారం అందిస్తామని అందిస్తామన్నారు. జాతర ఏర్పాట్లలో కృషి చేసిన దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులను ఆమె అభినందించారు. స్వామివారి కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, మాజీ చైర్మన్ రమేష్, అలయ కమిటీ చైర్మన్ రమేష్ పటేల్, గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు



# ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి చొరవతో నిధులు మంజూరు

### - కృతజ్ఞతలు తెలిపిన చీపునుంతల గ్రామ రైతులు...



**తలకొండపల్లి ఫిబ్రవరి23 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుంతల గ్రామంలో..ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న రైతుల కళ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చొరవతో నెరవేరబోతుందని గ్రామస్తులు,రైతులు పేర్కొన్నారు.వర్షాకాలం సంభవిస్తే చీపునుంతల గ్రామంలో ఉన్న అతిపెద్ద అమ్రాయ్ చేరువు అలుగు పారి రైతుల రాకపోకలకు అనేక ఇబ్బందులు ఎదురయ్యాయి.ఈ విషయం పట్ల అమ్రాయ్ చెరువు వద్ద బ్రిడ్జ్ మరియు పాతకోటతండా వరకు 3 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.4.20 కోట్ల రూపాయలు మంజూరు చేయబడింది.ఈ విషయం పట్ల చీపునుంతల గ్రామ రైతులు,గ్రామస్థులు సోమవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి యొక్క హైదరాబాదులోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి రైతులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేసి అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు.రైతులు బాగుంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.చీపునుంతల గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు వెంకట్ రెడ్డి నిరంతరం తమ వెంబడి ఉండి సెక్రటేరియట్ చుట్టూ తిరిగి గ్రామ అభివృద్ధి కోసం ఈ నిధుల మంజూరు చేయడంలో ఆయన జాప్యం ఉన్నట్లు తెలిపారు.గ్రామాల అభివృద్ధి కోసం నాయకులందరూ సమిష్టిగా ఉండాలన్నారు.అమ్రాయ్ చెరువు వద్ద బ్రిడ్జ మరియు బీటి రోడ్డుల టెండర్ పక్రియ పూర్తి చేసి త్వరితగతిన ఈ రెండు పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ.వెంకటరెడ్డి,గ్రామ మాజీ సర్పంచ్ కృష్ణయ్య,మాజీ ఉపసర్పంచ్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నకేశవులు,శ్రీనాథ్ రెడ్డి,గోపాల్ రెడ్డి,బుచ్చిరెడ్డి,వెంకటేశ్వర్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,జంగయ్య,రామకిష్ణయ్య,కృష్ణయ్య తదితరులున్నారు..

## జాతీయ సమైక్యతా శిబిరానికి మహేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని ఎంపిక

### - మహేశ్వరం ప్రిన్సిపాల్ డాక్టర్ సంగి రమేశ్



**మహేశ్వరం, ఫిబ్రవరి 23,(ప్రజా జ్యోతి)** జాతీయ సేవా పథకం(ఎన్ ఎస్ ఎస్) వాలంటీర్ల నైపుణ్యాలను, సాంస్కృతిక ప్రతిభను పెంపొందించాలనే లక్ష్యంతో భారత ప్రభుత్వ క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయ సమైక్యత శిబిరానికి మహేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు చెందిన జాతీయ సేవా పథకం ( ఎన్ఎస్ఎస్) వాలంటీర్ స్వర్ణ గంటి మనీషా ఎంపికయ్యింది. కళాశాలలో బీకాం రెండో సంవత్సరం చదువుతున్న మనీషా ఫిబ్రవరి 17 నుండి 23 వరకు ఏడు రోజులపాటు కేరళలో కుట్టికన్నంలో జరుగుతున్న జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొన్నారు.కేరళలోని మరియన్ కళాశాలలో జరిగే ఈ శిబిరానికి వాలంటీర్ల ఎంపిక ప్రక్రియలో మనీషా సాంస్కృతిక అంశాల్లో ప్రతిభ కనబరిచి ఎంపిక అయింది ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంగి రమేశ్ మాట్లాడుతూ "ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహేశ్వరం విద్యార్థులు విద్యలోనే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లో, జాతీయ స్థాయి వేదికలపై తమ ప్రతిభను చాటుకోవడం ఆనందదాయకమని, మనీషా ఎంపిక కళాశాల ప్రతిష్ఠను మరింత పెంచిందని, గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చిన విద్యార్థులు తమలో దాగి ఉన్న ప్రతిభను బయటకు తీసుకురావడానికి మహేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల వేదికగా నిలుస్తోందని, మట్టిలో మాణిక్యాలను వెలికితీసే విద్యాసంస్థగా గుర్తింపు పొందుతోంది. భవిష్యత్తులో కూడా ఇలాంటి జాతీయ స్థాయి అవకాశాలను విద్యార్థులు వినియోగించుకొని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు".ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది కళాశాల వాలంటీర్ మనీషాను, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిని డాక్టర్ జహీదాబేగంను అభినందిస్తూ, మనీషాకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆమె శిబిరంలో ఉత్తమ ప్రదర్శన చేసి కళాశాలకు మరింత గౌరవం తీసుకురావాలని ఆకాంక్షించారు.

# ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో రిలే నిరాహార దీక్షలు

### దీక్షలకు అనుమతించాలని కోరుతూ పోలీసులకు వినతి
### దీక్షలకు సిద్ధం కానున్న అంబేద్కర్ యువజన సంఘం
### విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య



**యాచారం, ఫిబ్రవరి 23 (ప్రజాజ్యోతి):** పరిష్కృతంకాని అపరిష్కృత సమస్యలపై పోరాడేందుకు అంబేద్కర్ యువజన సంఘం సన్నద్ధమవుతుంది. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు రిలే నిరాహార దీక్షలకు పూనుకుంటున్నట్లు విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య చెప్పారు. ఈ మేరకు సోమవారం జంగయ్య దీక్షల కోసం అనుమతించాలని కోరుతూ పోలీసులకు వినతి పత్రం ఇచ్చారు. శాంతియుతంగా జరిగే దీక్షలకు అనుమతించాలని కోరారు. అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో తదుపరి కార్యాచరణకు నిర్ణయం తీసుకోనిందని చెప్పారు. అయితే గత 15 రోజుల క్రితం ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని వైద్యాధికారులకు వినతి ఇచ్చామని చెప్పారు. సమస్యలు పరిష్కరించకపోగా ఎక్కడి సమస్యలు అక్కడే తిష్ట వేశాయని చెప్పారు. వైద్య సౌకర్యాల సమస్య ఉండడం వల్లే ఈ నెల 19న వైద్యం వికటించి శిశువు మృత్యువాత పడ్డాడని చెప్పారు.. పేదలు ఎందరో వైద్యం కోసం ఆసుపత్రిని ఆశ్రయిస్తున్నారని వారి నమ్మకానికి అనుగుణంగా వైద్య సేవలు అందించడంలో భరోసా ఇవ్వడం లేదన్నారు. వీటన్నిటి నేపథ్యంలోనే రోగులకు మేలు జరిగేలా దీక్షలకు సన్నద్ధమవుతున్నామని చెప్పారు.

## గ్రామ సెక్రటరీపై వార్డు సభ్యుడి ఆరోపణలు

**యాలాల్ ఫిబ్రవరి 23 ప్రజాజ్యోతి** యాలాల మండలంలో జుంటుపల్లి గ్రామంలో గ్రామ సెక్రటరీపై వార్డు సభ్యుడు తీవ్ర ఆరోపణలు చేశారు. గ్రామ అభివృద్ధి పనులను సక్రమంగా నిర్వహించడం లేదని, ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు.వార్డు సభ్యుడు మాట్లాడుతూ, పలు సార్లు గ్రామస్తులు తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాల సమస్యలపై ఫిర్యాదు చేసినప్పటికీ సెక్రటరీ తగిన చర్యలు తీసుకోలేదని తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలు విషయంలో కూడా నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నారని ఆయన విమర్శించారు.అదే విధంగా గ్రామ పంచాయతీ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడంలో ఆలస్యం జరుగుతోందని, దీనివల్ల గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వార్డు సభ్యుడు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఆరోపణలపై స్పందించిన గ్రామ సెక్రటరీ, తాను విధులను నిబద్ధతతో నిర్వర్తిస్తున్నానని, సాంకే క కారణాల వల్ల కొన్ని పనులు ఆలస్యమయ్యాయని వివరణ ఇచ్చారు. అవసరమైన చర్యలు త్వరలోనే చేపడతామని తెలిపారు.ఈ ఘటనపై గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. అధికారులు విషయాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ 10 వార్డ్ మెంబర్ శ్రీనివాస్ గ్రామస్తులు తతలు పాల్గొన్నారు



# చేవెళ్ల మున్సిపాలిటీలకు 'వంద కోట్లు'!

- మూడు పట్టణాలకు భారీ ప్యాకేజ్
- ఐదేళ్ల మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయండి
- ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు
- చేవెళ్ల మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లకు ఘనంగా సన్మానం











**చేవెళ్ల ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి):** చేవెళ్ల నియోజకవర్గ రాజకీయాల్లో కొత్త ఊపు తీసుకొస్తూ మూడు మున్సిపాలిటీల అభివృద్ధికి రూ.100 కోట్ల చొప్పున నిధులు కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రకటించారు. ఐదేళ్ల కాలానికి సంబంధించి సమగ్ర అభివృద్ధి ప్రణాళిక (మాస్టర్ ప్లాన్) సిద్ధం చేసి ప్రాధాన్యతా క్రమంలో పనులు ప్రారంభించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తాగునీరు, డ్రైనేజీ, సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాళు ,, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం వంటి మౌలిక వసతుల అభివృద్ధి ప్రధాన లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరే పనులకే తొలి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.సోమవారం చేవెళ్ల మున్సిపాలిటీలోని కేజీఆర్ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే కాలే యాదయ్య అధ్యక్షతన జరిగిన మున్సిపల్ చైర్‌పర్సన్, దేవర సమతా వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ కాసుల రాము గౌడ్, కౌన్సిలర్ల సన్మాన కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ పట్నం మహేందర్, రెడ్డి, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నరసింహారెడ్డి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ మాజీ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 86 శాతం మున్సిపాలిటీల్లో విజయం సాధించడం కార్యకర్తల ఐక్యతకు నిదర్శనమని మంత్రి అన్నారు. టికెట్ రాకపోయినా పార్టీ కోసం శ్రమించిన ప్రతి నాయకుడు గెలిచిన వారితో సమానమని కొనియాడారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపై దృష్టిరాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ ఇదే జోష్ కొనసాగించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్--బీజేపీ మధ్య అనైతిక ఒప్పందాలు జరిగాయని ఆరోపిస్తూ, అయినప్పటికీ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చారని వ్యాఖ్యానించారు.పారదర్శకంగా పనిచేస్తే నిధులకు కొరత లేదుకౌన్సిలర్ల బాధ్యత మరింత పెరిగిందని, ప్రజలకు అందుబాటులో ఉండి పారదర్శకంగా పనిచేస్తే ప్రభుత్వం నుంచి అవసరమైన నిధులు అందుతాయని మంత్రి హామీ ఇచ్చారు. మీ పని తీరుతోనే భవిష్యత్తులో పార్టీ భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి వేగవంతమవుతోందని తెలిపారు.ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ. .నియోజకవర్గంలోని మున్సిపాలిటీల అభివృద్ధి కొరకు స్పెషల్ నిధుల కోసం కృషి చేస్తామన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రతి ఒక్కటి నెరవేర్చాలని కౌన్సిలర్లకు సూచించారు. అలాగే ఎన్నికల్లో భాగంగా అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చొరవ తీసుకోవాలన్నారు. అందరూ సమన్వయంతో పని చేస్తూ మున్సిపల్ అభివృద్ధి ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బక్క రెడ్డి మాధవి యాదిరెడ్డి, సోలిపురం సుచిత బల్వంత్ రెడ్డి, ధవల్గారి గోపాల్ రెడ్డి, తాళ్లపల్లి నరసింహులు, పైండ్ల మధుసూదన్ రెడ్డి, కాసుల రాము గౌడ్, మద్దెల శ్రీనివాస్, బండారి శైలజ ఆగి రెడ్డి, దేవర సమత, కృష్ణ నాయక్, మంగలి కళ్యాణి యాదగిరి, పిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, చేవెళ్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, ముడిమ్యాల పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాములు, సర్పంచులు, ఉప సర్పంచులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వార్డు సభ్యులు, గ్రామాల అధ్యక్షులు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మోసపు హామీలు ఇంకెన్నాళ్లు

**-మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలి**
**-అభివృద్ధికి మేము సహకరిస్తాం**
**-అబద్ధపు హామీలను తిప్పి కొడతాం**
**-తప్పుడు కేసులకు భయపడం**
**-మా వెంట ప్రజాబలం ఉంది**
**-తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి**

**తాండూరు ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి :-** గత ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలే నెరవేర్చలేని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మరోసారి మున్సిపల్ ఎన్నికలలో అబద్దపు హామీలు ఇచ్చారని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి విమర్శించారు. సోమవారం రోజు తాండూరు పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కాంగ్రెస్ నాయకులు ఇదివరకు జరిగినమున్సిపల్ ఎన్నికలలో అబద్దపు హామిలను ఇచ్చారని గుర్తు చేశారు.ఈ నెల 13 న జరిగిన కౌంటింగ్ కేంద్రంలోకి వెళ్లిన తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, మరి కొంతమంది కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాల్సిన పోలీస్ లు మాపైన కాక్ష సాధింపుతో కేసులు పెట్టారని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి మీడియా ముందు వెల్లడించారు.తాండూరులో కాంగ్రెస్ పార్టీ నాయకుల అరాచకాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని గుర్తు చేశారు. మాతో ఎదురుకోలేకనే పోలీసులను అడ్డుపెట్టుకొని అక్రమంగా కేసులు నమోదు చేస్తున్నారని విమర్శించారు. తాండూరులో కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని పేర్కొన్నారు. తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నంగనాచీ మాటలు, ఊసరవెల్లి లాగా రంగులు మార్చే అలవాటు కలిగిన ఎమ్మెల్యే అని విమర్శించారు. మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను బెదిరింపులకు గురి చేశారని గుర్తు చేశారు. తాండూర్ మున్సిపాలిటీలో మాకున్న 12 మంది కౌన్సిలర్లతోనే మీ అబద్ధపు హామీలను నెరవేర్చే వరకు ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో నర్సిరెడ్డి, పట్లోళ్ళ నర్సింలు, పలువురు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు ఉన్నారు.




# కేసారం గ్రామంలో తొలి గ్రామ సభ ఘనంగా నిర్వహణ

**త్రాగునీరు--మురికికాలువలు-**
**-అండర్ డ్రైనేజీపై కీలక నిర్ణయాలు...**
**త్వరలోనే సీసీ కెమెరాలు బిగింపు: సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య**



**మోమిన్ పేట్. ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి)**కేసారం గ్రామంలో సోమవారం తొలి గ్రామ సభ ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది. గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు ముఖ్య అంశాలపై చర్చలు జరిపి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ గ్రామ సభ గ్రామ పంచాయతీ సెక్రటరీ రవి ఆధ్వర్యంలో, సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ప్రధానంగా గ్రామంలో నెలకొన్న త్రాగునీటి సమస్య, మురికికాలువల నిర్వహణ, అండర్ డ్రైనేజీ సదుపాయాలపై సమగ్రంగా చర్చించారు. గ్రామ ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న సర్పంచ్ కిష్టయ్య మాట్లాడుతూ, "గ్రామాభివృద్ధి మా ప్రధాన ధ్యేయం అన్నారు. త్రాగునీరు, పారిశుధ్యం వంటి ప్రాథమిక సమస్యలను అతి త్వరలోనే పరిష్కరిస్తాం" అని హామీ ఇచ్చారు.అలాగే గతంలో ఏర్పాటు ప్రతి చేసిన వీధి దీపాల నిర్వహణపై గ్రామ సభలో చర్చకు వచ్చింది దీనిపై గ్రామ ప్రజలు ప్రశంసల జల్లు అలాగే గ్రామ భద్రత దృష్ట్యా సీసీ కెమెరాలను త్వరలోనే ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ రవి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, జిపిఓ బాలరాజ్, ఆశా కార్యకర్త లక్ష్మి, అంగన్వాడీ టీచర్ నిర్మల, ఫీల్డ్ అసిస్టెంట్ అశోక్, టెక్నికల్ అసిస్టెంట్ వెంకటేష్, మిషన్ భగీరథ లైన్మెన్ ప్రశాంత్ గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.గ్రామ ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. తొలి గ్రామ సభలోనే సమస్యల పరిష్కారానికి దిశానిర్దేశం కావడం గ్రామ ప్రజల్లో ఆశాభావాన్ని నింపింది.

# కరన్ కోట్ మాజీ వార్డు సభ్యుడి దారుణ హత్య

**-నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు**



**తాండూరు ఫిబ్రవరి 23 ప్రజా జ్యోతి :-** తాండూరు మండలం కరన్ కోట్ గ్రామ పంచాయతీ మాజీ వార్డు సభ్యుడు డప్పు సాయిలు ను అదే గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ బైండ్ల బాలప్ప అత్యంత దారుణంగా హత్య చేశాడు. కరన్ కోట్ ఎస్సై వినోద్ తెలిపిన వివరాల ప్రకారం తాండూర్ మండలం కరన్ కోట్ గ్రామంలో సోమవారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో డప్పు సాయిలు(45) తండ్రి తమ్మప్ప కులం ఎస్సీ మాదిగ కులానికి చెందిన వ్యక్తిని అదే గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ బైండ్ల బాలప్ప హత్య చేసినట్లు చెప్పారు. హత్యకు పాల్పడిన నిందితుడు బైండ్ల బాలప్ప ను అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

# ఉప ముఖ్యమంత్రి కి స్వాగతం పలికిన కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ స్నేహమేహ్రా



**వికారాబాద్, ఫిబ్రవరి 23(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా అనంతగిరి హరిత రిసార్ట్ లో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల డిసిసి అధ్యక్షుల కోసం నిర్వహిస్తున్న పది రోజుల శిక్షణా శిబిరం లో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఉప ముఖ్యమంత్రి కి పుస్తకం అందించి స్వాగతం పలికినారు. అదేవిధంగా జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా మొక్కను అందించి స్వాగతం పలికారు.